# సణుగుడు

* మునిసిపల్ ఇంజనీర్ల పాపం ఇప్పుడైనా పండుతుందా?
* కమీషనర్ మీద కోటి ఆశలు.
* టౌన్ జనాన్ని ఎందుకింత వేధించడం?

నెల్లూరు మునిసిపల్ పరిధిలో వేసిన సిమెంటు రోడ్లను ముఖ్యమంత్రి సాంకేతిక సలహాదారుడు సుబ్బరామరెడ్డి పరిశీలించి వెళ్లారు. వాటిని చూడగానే ఆయనకు నోట మాట రాలేదు. సిమెంటు రోడ్డు వేసిన ఆరు నెలల తర్వాత కూడా తడి ఆరక పోవడమనేది నలభై ఏళ్ల తన సర్వీసులో కని, విని ఎరుగలేదని, ఇంత గొప్ప ఘనకార్యం సాధించిన మునిసిపల్ ఇంజనీర్ల మహత్తును చూసి అబ్బుర పడ్డారాయన. ఆ రోడ్లు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగడంలో వింతేమీ లేదు. సిమెంటు బదులు బూడిద వేసి కూడా రోడ్లు నిర్మించవచ్చునని, కట్టడాలు కట్టవచ్చునని ప్రపంచంలో ఏ ఇంజనీరుకు తెల్సి వుంటుంది చెప్పండి?

ఈ ఆరునెలలుగా పత్రికలు రచ్చ చేస్తున్నాయి; ప్రతిపక్ష కౌన్సిలర్లు అరిచి గిపెడుతున్నారు; జనం ఛీకొడుతున్నారు; కాని మునిసిపల్ ఛైర్మన్‌కు కాని, నిన్న మొన్నటి వరకు వుండి వెళ్లిన కమిషనర్లకు కాని చీమ కుట్టినట్లు కూడా లేదు. వారిలో స్పందన వుండే అవకాశం కూడా లేదు. జరిగే ప్రతి దోపిడీ పనిలో వాటాలు పంచుకుని తినే నీమలకు పాపాలు కడగాలన్న ఆలోచన ఎందుకు వస్తుంది? మొన్నటి వరకు మంత్రిగా వుండిన ఆదాల ప్రభాకరరెడ్డి ఈ దుర్మార్గపు రోడ్డు దోపిడీపై చర్య తీసుకుని వుండ వచ్చు. రాజకీయాలలో ఆయన నిజాయితీపరుడు; చిల్లి చినతల్లు కూడా ఆశించి ఎరుగడు; తాను నీతిగా వుండడం తప్ప నీతి తప్పే వారిని అదుపు చేయవల్సిన బాధ్యత తనది కాదన్నట్లు గమ్మునుండి పోయాడాయన. వీటిలో వేలు పెడితే తనకు రాజకీయంగా ఎటువంటి ఇబ్బందులు వస్తాయోనన్న భయంతో వీటి వైపు చూడకుండానే కాలం గడిపేశాడు.

పొరపాటునో లేక ఇంజనీర్ల గ్రహపాటునో సుబ్బరామరెడ్డి సందర్శన జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంజనీరింగ్ విభాగంలో జరిగే తవకతవకలను కనిపెట్టి, చర్యకు సిఫార్సు చేయడమే ఆయన డ్యూటీ. ఆయన వస్తున్నాడంటే చాలు - ఇంజనీర్ల గుండెలలో రైళ్లు పరుగెడుతున్నాయి. కొన్ని వందల మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసి వుంటాడు ఈ అయిదారేళ్ల కాలంలో. ఆయన కళ్లు పడ్డాయి కాబట్టి మునిసిపల్ ఇంజనీర్ల పాపం పండి తీరాలి. ఆ రోడ్డు దగ్గర ఆయన ఆ ఇంజనీర్ల మీద, కాంట్రాక్టర్ల మీద విరుచుక పడ్డాడు. ఇంత ఘోరమా అని ఆవేదన వ్యక్తం చేశాడు.

అయితే సుబ్బరామరెడ్డి నివేదిక వెలుగు చూడకుండా చేయడానికి మన ఛైర్మన్ గారు ప్రయత్నం ప్రారంభించారట. గతంలో మునిసిపల్ మంత్రి ఫరూఖ్ ఇదే రోడ్ల మీద విచారణ ప్రకటించగానే రైలెక్కి వెళ్లి ఆయన్ను చల్లబరచి వచ్చారు ఛైర్మన్ గారు. ఇప్పుడు సుబ్బరామరెడ్డి విషయంలోను అదే దారి తొక్కబోతున్నారామె. ఫలితం ఏమిటో వేచి చూడవల్సిందే.

నిజానికి బూడిదతో రోడ్లు వేసి, సిమెంటు ఖర్చు వ్రాసి, లక్షలు బొక్కిన ఈ ఇంజనీర్లను సస్పెన్షన్ వంటి చిరు చర్యలతో వదలి పెట్టడమే తప్పు; వీరందరినీ అవినీతి నిరోధక చట్టం క్రింద జైలులో పెట్టి, ప్రాసిక్యూట్ చేయడం న్యాయం.

***

కొత్త కమీషనర్ సోమిరెడ్డి మునిసిపాలిటీలో కలకలం రేపుతున్నాడు. చాలా కాలమైంది - ఇటువంటి గడుసు పిండాన్ని మునిసిపల్ ఆవరణంలో చూసి. గతంలో నాగేశ్వరరావు, రామచంద్రారెడ్డి వంటి కమీషనర్లు మునిసిపల్ వ్యవహారాలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. టౌన్ సమస్యల పరిష్కారానికి మనసుపెట్టి ఆలోచించేవారు. సిబ్బంది ఎవరైనా తోక ఆడిస్తే అట్నే తెగిపడేది. కేవలం కంటి బెదురుతో ఎవరి



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ట్రస్టు ద్వారా డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం తెలుగుశాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె.యస్. రఘుబాబు సన్మానిస్తున్న ఎస్.వి. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. పి. మురళి, నేదురుమల్లి పద్మనాభరెడ్డి, పి.వి. రమణారెడ్డి.


పనులు వారు చేసుకునే వారు ఉద్యోగుంతా.

ఇన్నాళ్లకు మళ్లీ అటువంటి పిండం దొరికింది మన మునిసిపాలిటీకి. సోమిరెడ్డి నిజంగా గడుసు పిండమే. వేకువన నాలుగు గంటలకే రోడ్ల మీదకు వచ్చేస్తున్నాడాయన. ఎప్పుడు ఎక్కడ తిరగబోతున్నాడో ఎవరికీ ముందుగా పోటీడి అందడం లేదు. దానితో వీధులు చిమ్మేవారు, ఇతర శానిటరీ సిబ్బంది బుద్ధిగా పనులు చేస్తున్నారు. టౌన్‌లో చాలా వరకు చెత్త మాయమైపోయింది. వీధులు శుభ్రంగా కన్పిస్తున్నాయి. దొంగ కొళాయిలున్న వారు బిక్కు బిక్కుమంటున్నారు. ఎప్పుడు కమీషనర్ ప్రత్యక్షమై పెనాల్టీ కక్కమంటాడోనన్న బెరుకు ఏర్పడింది. ఆఫీసులో వాతావరణమే మారిపోయింది.

కేవలం సిబ్బందే కాదు - కౌన్సిలర్లు కూడా హడలి పోతున్నారు. కమీషనర్ గదిలోకి వెళ్లి, దబాయించి, కాగితం మీద సంతకం పెట్టించుక రాగల్గిన కౌన్సిలర్ ఒక్కడు కూడా లేడు ఇప్పుడు. గత పది పదిహేనేళ్ల కాలంలో వచ్చిపోయిన ప్రతి కమీషనర్‌ను ఆట ఆడించారు కౌన్సిలర్లు. తిట్లతో, బెదరింపులతో, లంచాలతో, పలుకుబడులతో కమీషనర్లను లొంగ దీసుకోవడం; ఆ తర్వాత తమ కీలుబొమ్మలుగా మార్చుకుని మునిసిపాలిటీని దోచుకోవడం కౌన్సిలర్లకు అలవాటై పోయింది. చెత్త ట్రాక్టర్లు, నీళ్ల ట్యాంకర్లు, నామినేషన్ పనులు, దొంగ బిల్లులు, టెండర్లలో గోల్మాల్లు, ఇళ్ల ప్లాన్ మంజూరులో లంచాలు, వీధి లైట్ల కేటాయింపులో

తరువాయి 7వ పేజీలో


## 67వ జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి, M.P.,
పార్లమెంటు ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్
మరియు మాజీ ముఖ్యమంత్రి

జాతీయస్థాయిలో సింహపురికి ఒక ప్రత్యేక గుర్తింపును తెస్తూ...
అనునిత్యం ప్రజాసేవకే అంకితమైన
మనసున్న మంచిమనిషి, మా శ్రేయోభిలాషి
**శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి**
67వ జన్మదినోత్సవ శుభసందర్భంగా
మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ...
వారికి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలు
భగవంతుడు ప్రసాదించాలని,
మరెన్నో ఉన్నత పదవులనలంకరించాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

ఇట్లు
**తుంగా దయాకర్ రెడ్డి**
**తుంగా ఇందూధర్ రెడ్డి**
**తుంగా గిరిధర్ రెడ్డి**
నెల్లూరు

# ఖాకీ-నల్లకోటు తగాదాతీవ్రం!

## నెల్లూరుసంగతులు

న్యాయవాదులు, పోలీసుల మధ్య మాజీ ఐడి పార్టీ ఎస్.ఐ. వెంకటేశ్వర్లు కేంద్ర బిందువుగా ఏర్పడిన వివాదం మలుపులు తిరుగుతూ చిక్కుముళ్లతో బిగుసుకపోతూంది. 23వతేది నెల్లూరుకు సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ జి.బి.పట్నాయక్ రాకను పురస్కరించుకొని న్యాయసేవాసదన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పలు లోక్అదాలత్ కేసులు పరిష్కరిస్తారు. కాని ఈ కార్యక్రమ ఆహ్వాన పత్రాల్లో ఎస్పీ శ్రీనివాస రెడ్డి పేరు ముద్రించకపోవటం చర్చనీయాంశమయ్యింది. లోక్అదాలత్‌లు జరిగినప్పుడు పోలీసుల సహకారం ఎంతో అవసరం. సహజంగా ఇది వరకు జరిగిన లోక్అదాలత్‌ల వేదికపై ఎస్పీ కూడా ఒక ముఖ్యఅతిధిగా కూర్చునేవారు. ఈసారి ఆహ్వాన పత్రంలో న్యాయమూర్తులు జి.బి.పట్నాయక్, డాక్టర్ మోతీలాల్, బి.నాయక్, డి.ఎస్.ఆర్.శర్మ, కలెక్టర్ అనంతరాము, జిల్లా జడ్జి బి.చంద్రకుమార్ పేర్లు వేసి సరిపెట్టారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి దృష్టికి తాము ఐడి పార్టీ ఎస్ఐ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేయమని 31రోజులు కోర్టు విధులు బహిష్కరించి చేసిన పోరాటం, ఎస్పీ. ఎస్ఐను వెనకేసుకొస్తున్న విషయాన్ని తీసుకవెళ్లాలని న్యాయవాదులు రంగం సిద్ధం చేసుకొంటున్నారు. ఎస్ఐ

తరువ 11వ పేజీలో


## ప్రగాఢ సానుభూతి



మాకు అత్యంత ఆప్తులు, ప్రముఖ సాహితీవేత్త

### శ్రీ వాకాటి పెంచలరెడ్డి గారు

80వ పుట్టినరోజు జరుపుకునే సమయంలో
ఆకస్మికంగా మాకు దూరం కావడం నమ్మలేకున్నాం.
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తూ,
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

డా. పల్లంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, M.S., M.Ch.,
డా. పల్లంరెడ్డి యశోధర, M.D., D.G.O.,
పల్లంరెడ్డి స్ఫూర్తి ... కుమార్తె

శ్రీ దుర్గా సూపర్‌స్పెషాలిటీ న్యూరో సర్జరీ హాస్పిటల్

15/266, బృందావనం మెయిన్ రోడ్డు, (తిక్కన టెలిఫోన్‌భవన్ తూర్పువైపు)
నెల్లూరు, ఫోన్ : 332970




నెల్లూరు విజయమహల్ గేటు వద్ద జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రక్కన మునిసిపల్ ఛైర్మన్ అనురాధ.

# పైలెట్‌ప్రాజెక్ట్ పని జోరుకావాలి

## సోమిరెడ్డి

జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద 40కోట్ల రూపాయల్లో, 12కోట్ల రూపాయలు విడుదలై ఇప్పటికి ఆరు నెలలు దాటినా పనులు నత్తనడకన జరగడాన్ని సమాచారమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆక్షేపించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని గోల్డెన్ జూబ్లీ హాల్‌లో పైలెట్ ప్రాజెక్ట్ పనుల ప్రగతిని మంత్రి సమీక్షించారు. జిల్లాలోని ప్రతి మండలంలో రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసి మార్చిమాసాంతంలోగా రక్షిత మంచినీట పథకాల నిర్మాణ పనులు మొదలు పెట్టాలన్నారు. టోటల్ శానిటేషన్ పథకం క్రింద హైస్కూళ్లు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో మరుగుదొడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణానికి మంజూరైన 17 కోట్ల రూపాయలలో మూడు కోట్లు విడుదలయ్యాయన్నారు. జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ పనుల సమీక్షకు జడ్పీలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కలెక్టర్ అనంతరాము మాట్లాడుతూ గ్రామాలలో కళాశాలల ద్వారా పైలెట్ ప్రాజెక్టుల గూర్చి ప్రచారం ముమ్మరం చేశామన్నారు. రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటైన తర్వాత ఆయా గ్రామాలలోని కమిటీలు ఆ పథకాల రిపేర్ల కోసం వారే నిధులు ఖర్చు చేయాల్సి వుంటుందన్నారు. సమావేశంలో ఎమ్పీ డాక్టర్ వుక్కాల రాజేశ్వరమ్మ, ఎమ్మెల్యేలు పరసారత్నం, రామనారాయణరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ, దుర్గాప్రసాద్, బొల్లినేని కృష్ణయ్య, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.రావత్ తదితరులు పాల్గొన్నారు.

### చీటిల డబ్బుతో పరార్

నెల్లూరు ప్రజల నమ్మకాన్ని సొమ్ము చేసుకోవడం మోసగాళ్లకు అలవాటై పోయింది. ఇప్పటికే చీటిల పేరుతో నమ్మబలికి బిచాణా ఎత్తేసిన మోసగాళ్ల జాబితాలో స్టోన్‌హౌస్‌పేటకు చెందిన రవిబాబు చేరాడు. రవిబాబు యాభై వేల చీటిలు ఆరు, ముప్పైవేల చీటిలు మూడు వేశాడు. చీటిల నమ్మకం పేరుతో మరో రెండు లక్షలు అప్పు చేశాడు. నెల క్రితం బాలాజీనగర్‌కు చెందిన రవికుమార్ యాభై వేల రూపాయల విలువ చేసే రెండు చీటిలు పాడుకొన్నాడు. జనవరి 23తేది ఈ డబ్బులు ఇస్తానని నమ్మబలికి భార్యాబిడ్డలతో వుడాయించాడట. భార్యాపిల్లలను మాత్రం ఆత్మకూరు మండలం పెన్నవాడలో అత్తవారింట్లో వదిలి వెళ్లాడట. రవిబాబు బాధితులు విషయాన్ని అతని తండ్రి దృష్టికి తీసుకెళ్లగా తనకేమీ సంబంధం లేదని తేల్చి చెప్పాడట. ప్రస్తుతం ఈ కేసు పోలీసుల వరకు వచ్చింది. దర్యాప్తు మొదలు కాలేదు. ప్రజలు చీటిలు కట్టేందుకు చీటీల ఓనర్ మాటలే నమ్మి, స్థితిగతులు చూడక పోవడం వల్ల ఇటువంటి మోసాలు తరచూ పునరావృతమవుతున్నాయి.

# ఎక్కడుంది పారదర్శకత

## బడ్జెట్‌పై నేదురుమల్లి

తెలుగుదేశం ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పనలో పారదర్శకత పాటించినట్లు చెప్పడం అర్థం లేని వాదనని, ఇదంతా వట్టిమాటేనని నరసారావుపేట ఎమ్పీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి చెప్పారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదించిన అసెంబ్లీ ఆ తర్వాత ఒక్కొక్క శాఖకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ విధంగా మంజూరైన నిధుల పరిధిలోనే ఖర్చులు చేయాల్సి వుంటుందని, కానీ దురదృష్టవశాత్తు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత అసెంబ్లీ ఆమోదించిన బడ్జెటుకు కట్టుబడి ఖర్చు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. అందువల్ల బడ్జెట్‌ను ప్రజల ముందుంచినా, ఉంచకపోయినా దాని వల్లఅదనపు ప్రయోజనం ఏమి వుండదన్నారు. బడ్జెట్ రూపకల్పనలో సేల్స్ టాక్స్‌కు సంబంధించిన విషయాలు మినహా మరే ఇతర అంశాల్లోనూ రహస్యాలేమీ వుండవన్నారు. గత అయిదేళ్లలో బడ్జెట్‌కు సంబంధించి జమా ఖర్చులపై శ్వేతపత్రాన్ని సమర్పిస్తే తాను చెబుతున్న విషయాలు విశదమవుతాయన్నారు. పనికి ఆహార పథకం కింద రాష్ట్రానికి ఉచితంగా కేటాయించిన రెండువేల కోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని దుర్వినియోగం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. గతవారంలో తన నేతృత్వంలో జరిగిన పార్లమెంటరీ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో నిబంధన మేరకే వ్యవహరించినట్లు జనార్ధనరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి, దేవకుమార్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## శుభాకాంక్షలు



అసెంబ్లీ అష్యూరెన్స్ కమిటీ ఛైర్మన్‌గా
నియమింపబడిన
### శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డిగారు
పదవీబాధ్యతలు చేపట్టిన
శుభసందర్భంగా వారికి
మా హార్దిక శుభాకాంక్షలు.

మొగళ్లూరు వెంకటశేషయ్య
జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి, బుచ్చిరెడ్డిపాలెం

## సణుగుడు

2వ పేజీ తరువాత

మోసాలు, ఆక్రమణల తొలగింపు పేరుతో బ్లాక్ మెయిల్ వంటి పనుల న్నిటికీ అలవాటు పడి వున్నారు కౌన్సి లర్లు. చాలా లాభసాటి వ్యాపారంగా మారిపోయింది ఈ పదవి వారికి.

ఇప్పటి ఛేర్మన్ అనురాధ వచ్చిన తర్వాత అయితే చెప్పనే పని లేదు. మునిసిపాలిటీ ఖజానాను దోచుకోవ డంలో ఎన్నెన్ని ఎత్తుగడలు పన్నవచ్చో నిరూపించి చూపుతున్నారామె. కొందరు కౌన్సిలర్లు ఆమెతో పూర్తిగా ఖిలాఖత్ అయి గుడిని గుడిలో లింగాన్ని స్వాహా చేస్తున్నారు. గత రెండేళ్లుగా వచ్చిన ప్రతి కమీషనర్‌ను అదరగొట్టి, బెదరగొట్టి లొంగ దీసుకోవడం; ఆ తర్వాత తమ ఇష్టారాజ్యంగా అరగించడం అలవాటై పోయింది వీరికి. సోమిరెడ్డి రాకతో వారి ఆటలకు అంబాలీస్ చెప్పక తప్పలేదు.

నెల్లూరుకు ఎటువంటి కమీషనర్ వస్తే బాగుంటుంది అని జనం ఎదురు చూశారో సరిగ్గా అటువంటి అధికారే వచ్చాడు ఇప్పుడు. ఆయన్ను సక్రమంగా వాడుకోవడం మన కర్తవ్యం. సోమిరెడ్డి తీసుకుంటున్న కొన్ని చర్యలు కొంత కఠినంగా కన్పడుతున్నాయి. మునిసిపల్ ఆఫీసుకు పోలీసు సూపరింటెండెంట్‌ను పిలిపించడం పట్ల చాలా మందిలో అసంతృప్తి రేకెత్తుతున్నది. కౌన్సిలర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణ వస్తున్నది.

కొన్ని నిర్ణయాత్మక చర్యలు అమలు జరపాలంటే కొంత కఠినత్వం తప్పనిసరి. సివిల్ అధికారులను బెదరించి లొంగ దీసుకోవాలనే ధోరణి ఛోటా రాజకీయ వాదులలో వున్నప్పుడు పోలీసు పెద్దల సహకారం తీసుకోవడం ఎంత మాత్రం తప్పు కాదు. కౌన్సిలర్ల పట్ల సౌమ్యంగా ప్రవర్తించలేక పోవడం తప్పు కావచ్చు కాని, ఎవరైనా అధికారి తమతో మృదువుగా మాట్లాడితే అది అతడి బలహీనతగా భావించే దురల వాటు వుంది కౌన్సిలర్లలో. దాన్ని పోగొట్ట డానికైనా సోమిరెడ్డి వంటి వారు వారితో పొయ్యిలో కట్టె విరిచి పెట్టినట్లు మాట్లాడడం అవసరం. ఇటువంటి చిన్న చిన్న తప్పులు చూపించి సోమిరెడ్డి వంటి అధికారులను పోగొట్టుకుంటే నష్టపోయేది నెల్లూరు నగరం. అందువల్ల సాధారణ ప్రజానీకం ఆయనకు తమ నైతిక మద్దతు తెల్పడం మంచిది.

***

ఎస్పీ గారు టౌన్‌లో ప్రవేశపెట్టిన నిషేధాజ్ఞలు సామాన్య పౌరుల పాలిట వేధింపులుగా పరిణమిస్తున్నాయి. రాత్రి 9.30 గంటల తర్వాత ఏ అంగడి, వ్యాపార సంస్థ తెరిచి వుండడానికి లేదని నిర్బంధిస్తున్నారాయన. దాన్ని క్రింది స్థాయి పోలీసులు దుర్మార్గంగా దుర్వినియోగం చేస్తున్నారు. 9 గంటల ప్రాంతంలో జీపులో రోడ్డుపైకి రావడం; అంగళ్ల వారిని అమ్మ బూతులు తిట్టడం, లాఠీలు ఝుళిపించడం, పెద్ద పెద్దగా కేకలు పెట్టడం వీరికొక సరదాగా మారింది.

స్టార్ హోటళ్లు, బ్రాండి షాపులు, పెద్ద పెద్ద రెస్టారెంట్లకు పకడ్బందీ చట్టం రక్షణ వుంది. అర్ధరాత్రి పన్నెండు గంటల వరకు స్టార్ హోటల్ రెస్టారెంట్లు, బార్లు తెరిచి వుంచినా పోలీసు ఏమీ చేయలేదు. వీరి ప్రతాపమంతా చిన్న చిన్న హోటళ్లు, తోపుడు బండ్ల మీదనే. తోపుడు బండ్ల మీద పండ్లు, పూలు అమ్ముకునేవారు; దోశలు, ఇడ్లీలు వడ్డించేవారికి వ్యాపారం జరిగేది ఫస్ట్ షో సినిమా వదలిన తర్వాత మాత్రమే. పగలంతా ట్రాఫిక్ సమస్య వల్ల వారి బండ్లను రోడ్లపైకి రానివ్వరు. ఆఫీసులలో ఆలస్యంగా పనిచేసేవారు, సినిమా చూసి ఇళ్లకు వెళ్లేవారు, ఆఖరి బస్సు కోసం ఎదురు చూసే వారు ఈ బండ్ల వ్యాపారు లకు ఖాతాదారులు. సరిగ్గా వారి వ్యాపా రం మొదలయ్యే సమయానికి పోలీసులు వచ్చి బలవంతంగా మూసివేస్తున్నారు. ఆ బండి మీద వచ్చే పాతిక, యాభై రూపాయల లాభంపై తమ కుటుంబా లను పోషించుకునే ఈ నిరుపేదల మీదనా ఎస్పీ గారు ప్రతాపం చూపవ ల్సింది?

ఏ కారణంతో, ఏ పుద్దేశ్యంతో ఆయన ఈ నిషేధాజ్ఞలు విధించినా అవి ప్రజల వేధింపు కోసం తప్ప, ప్రజల మేలు కోసం ఉపయోగపడడం లేదు. డబ్బున్న వారి సౌకర్యాలను నివారించే అధికారం ఆయనకు ఎప్పటికీ దొరకదు; పేద వారిని ఏమి చేసినా అడిగేవారు వుండరనుకోవడం తప్పు. ఆయన తన ఉత్తర్వులను ఉపసంహరించుకోవడం అవసరం.

## నెల్లూరుముచ్చట్లు

8వ పేజీ తరువాత

### జనార్దనరెడ్డి ట్రస్ట్ పురస్కారాలు

మాజీ ముఖ్యమంత్రి, నరసారావు పేట ఎమ్పీ జనార్దనరెడ్డి జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని 20తేదీ విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజిలో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు జనార్దనరెడ్డి ట్రస్ట్ ఆర్థిక పురస్కారాలు అందించింది. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నుంచి ఇంజనీరింగ్ చదివే వారి వరకు వెయ్యి రూపాయల నుంచి ఐదు వేల వరకు ఆర్థిక పురస్కారాలను ఎస్వీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మురళి అందించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు డాక్టర్ కె.ఎస్.రమణ, సేతు విశ్వనాథరెడ్డి, ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధాకర్‌రెడ్డిలతో పాటు వేదురుమల్లి పద్మనాభరెడ్డి, పి.వి.రమణారెడ్డి కూడా పాల్గొన్నారు. జనార్దనరెడ్డి రాజ్యసభ సభ్యునిగా, శాసనసభ, శాసనమండలి సభ్యునిగా తనకొచ్చే పెన్షన్‌కు కొంత మొత్తాన్ని సమకూర్చి ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు.

### వాకాటి పెంచలరెడ్డి సంతాప సభ


సాహితీవేత్త వాకాటి పెంచలరెడ్డి [illegible] 20తేదీ సాయంత్రం టౌన్‌హాల్‌లో సింహపురి సంగీత సభ నిర్వహిస్తుంది. టౌన్‌లోని సాంస్కృతిక, సాహిత్య సంస్థలన్నీ ఇందులో పాల్గొంటు న్నాయి.


### ప్రకటన

[illegible]

కె. సేతుమాధవరావు, బి.ఏ., బి.ఎల్.
16/979, [illegible], నెల్లూరు





## జిల్లావార్తలు

5వ పేజీ తరువాత

వాల్సి వుంది.

### తెలుగు తమ్ముళ్లకు అడ్డాగా మారిన ఆస్పత్రి

రోగులకు సేవ చేయాల్సిన కావలి ఏరియా ఆస్పత్రిని తెలుగు తమ్ముళ్లు తమ రాజకీయ కార్యకలాపాల వేదికగా చేసుకొంటున్నారు. ఇక్కడ ఇష్టమొచ్చిన నిర్ణయాలు తీసుకొంటూ ప్రజలకు ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఛోటా నాయకుడు నుండి అందరూ అన్ని ముఖ్యమైన సమావేశాలు సైతం ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలోనే అనధికారికంగా జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికే నిత్యం వివిధ రకాలైన అంతర్గత తగాదాలతో రచ్చకెక్కిన వైద్యుల కారణంగా కొంత అప్రతిష్ట వుండగా, ప్రస్తుతం 'వంటేరు' ఒంటెద్దు పోకడలు ఆస్పత్రి ప్రతిష్టను మరింత దిగజారుస్తున్నాయి. ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి తమ్ముడు ఇక్కడ డాక్టరుగా పనిచేస్తూ వుండటం తోపాటు ఎన్నో వివాదాలకు కారణభూతుడయ్యాడు. యిప్పటికే పలుమార్లు బదలీ అయినప్పటికీ ఎమ్మెల్యే అండతో ఈ ఉత్తర్వులు అమలు కాకుండా ఆపగలిగారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ పేరిట ఏర్పడ్డ కమిటీ సైతం తెలుగు తమ్ముళ్లతో నిండిపోయిన కారణంగా కావలి ఆస్పత్రి 'మినీ దేశం కార్యాలయం'గా మారిపోయింది. ఎమ్మెల్యే వంటేరు కావలిలోలేని సమయంలో ఆస్పత్రి దేశం కార్యాలయంగా మారడం, ఆయన తమ్ముడు ముఖ్య విషయాలను పర్యవేక్షిస్తుండడంతో కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. 'ఆస్పత్రి అభివృద్ధి కమిటీ'లో అందరూ తెలుగు తమ్ముళ్లు చేరడంతో వీరి నిర్ణయాలు ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూజర్ ఛార్జీల' పేరిట ప్రారంభమైన వర్తన, కావలిలో శృతిమించిపోయింది. ఇప్పటికీ జిల్లాలో ఇతర ఆస్పత్రుల కంటే ఇక్కడ ఎక్కువగా యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీనికి తోడు ప్రస్తుతం దేశం నాయకుడిగా చలామణి అవుతున్న వ్యక్తికి ఆస్పత్రి ప్రాంగణంలోనే మందుల షాపు నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఆస్పత్రి స్థలంలోనే కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్న మరో దేశం నాయకుడ్ని ఇంత వరకు ఏ చట్టమూ ఏమీ చేయలేక పోయింది. ఆస్పత్రి ప్రహరీగోడ పగులగొట్టి కూరగాయల అంగడి నిర్వహించడం, అభివృద్ధి కమిటీ చూస్తూ వుండటం జరుగుతోంది. ఈ నాయకుడే ఇంకొంచెం ముందుకు వెళ్లి ప్రస్తుతం ఆస్పత్రి ప్రాంగణంలో ఎస్టిడీ బూత్‌ను సైతం ప్రారంభించాడు. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఆస్పత్రిలో సైకిల్ స్టాండ్ పెట్టి మరీ నిలువు దోపిడీ ప్రారంభించారు. ఈ విపరీత పోకడలు ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇబ్బందికరంగా మారింది. ఎవరైనా రోగులు ఆస్పత్రికి ఆటోలో గనుక వస్తే, ప్రాంగణంలోనికి వచ్చినందుకుగాను ఒక్క ఆటోకు అయిదు రూపాయలు వసూలు చేస్తున్నారు. దీనితో రోగులను రోడ్లోనే వదలి పెట్టడం జరుగుతోంది. దీని వల్ల రోగులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు.

కావలి పట్టణ అధ్యక్షుడు, పట్టణ తెలుగు మహిళ ప్రచార కార్యదర్శి, ఎమ్మెల్యే వంటేరు కార్యదర్శి ఈ ఆస్పత్రి అభివృద్ధి కమిటీలో వున్నారు. వీరుగాక సభ్యులుగా వున్నవారిలో తెలుగుయువత నాయకుడు, వార్డు నాయకులు వున్నారు. వీరు తీసుకొనే ప్రతి నిర్ణయాన్ని వంటేరు సమర్థించడంతో వీరికి ఎదురే లేకుండా పోయింది. ప్రజాక్షేమాన్ని చూడవల్సిన ఆస్పత్రిని అభివృద్ధి పేరిట వ్యాపార సంస్థ గాను, తమ జేబు సంస్థగానూ పరిగణించి వ్యాపారం చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని వున్నతాధికారులు సరిదిద్దాల్సి వుంది.



వై.బి. రెడ్డి శతజయంతి సభలో ప్రధాన వక్త డా. జ్యోతిర్మయిని సన్మానిస్తున్న డా. సుమతి నరేంద్ర, ఆనం వివేకానందరెడ్డి, టి.కె. రెడ్డి, పి.వి. రమణారెడ్డి, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, పాన్నాల రాముసుబ్బారెడ్డి, తదితరులు.

### ఎయిడ్స్‌లో ఆత్మకూరు రెండవ స్థానం

విధివంచితులైన ఎయిడ్స్ రోగులను ఆదరంతో చూడాలన్న నినాదాన్ని చేతల్లో చూపించిన వ్యక్తి డాక్టర్ రవికుమార్. ఆత్మకూరులో రవి చిన్న పిల్లల ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో వాసిలికి చెందిన నాలుగేళ్ల ఎయిడ్స్ బాలిక వైద్య సహాయానికి అవసరమైన మందులను ఆ పాప జీవించినంత కాలం అందిస్తానని వాగ్దానం చేశారు. ఈ బాలిక తండ్రి ఇటీవల ఎయిడ్స్ వ్యాధితో మరణించగా, తల్లి ఇదే వ్యాధిలో మరణశయ్యపై వుంది. ఆత్మకూరు గ్రామంలో ఎయిడ్స్ వ్యాధి సోకినవారు ఎక్కువ మంది వున్నారని, జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల స్థానంలో ఆత్మకూరు రెండవదని వసంతలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు వసంతలక్ష్మి చెప్పారు. ఆదివారం ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో నెల్లూరు రవి చిన్న పిల్లల ఆస్పత్రి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. నానాటికీ జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఎక్కువవుతున్న దృష్ట్యా, ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు. ఈ శిబిరంలో 3,100 మంది చిన్నారులను పరీక్షించి 2లక్షల యాభై వేల రూపాయల విలువైన మందులు పంచిపెట్టారు. శిబిరంలో డాక్టర్లు సుందరరామిరెడ్డి, రవి, అంజనీకుమార్, ఎం.రఘురామయ్య, సుధాకర్‌రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్‌రెడ్డి, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద మనస్సుతో ఒక బాలిక ప్రాణం కాపాడే పనికి ముందుకొచ్చిన డాక్టర్ దంపతులు అభినందనీయులు.






**జమీన్‌రైతు చందా**

సంవత్సరానికి రూ.150లు

## నెల్లూరుసంగతులు

4వ పేజీ కొరవ

వెంకటేశ్వర్లుకు న్యాయమూర్తి శ్రీదేవి అరెస్ట్ వారంట్ ఇవ్వడం, ఈ కేసులో ఎస్‌బి తరఫున బెయిల్ పిటిషన్ వేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో తన బంధువైన పెద్దయ్యకు ఈ పని అప్పగించారు. న్యాయవాది పెద్దయ్య వివాదాస్పదమైన ఈ కేసులో పోలీస్ క్లబ్‌కు వచ్చి కోర్టు కమీషనర్ ఉమామహేశ్వరరావు తనను తిట్టినట్లు ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టారు. ఈ కేసును నాల్గవ పట్టణ పోలీసులు వెనువెంటనే నమోదు చేశారు. ఎస్‌బిపై గతంలో ఉమామహేశ్వరరావు పెట్టిన కేసు విషయంలో రాజీకొస్తే ఈ కేసు విషయం పరిశీలిస్తామని పోలీసులు రాయబారం పంపినట్లు తెలిసింది. చిలికి చిలికి గాలివానగా మారి మలుపులు తిరిగిన ఈ వివాదంలో ముద్దాయిలైన ఎస్‌బి వెంకటేశ్వర్లు, లాంయర్ ఉమామహేశ్వరరావు బెయిల్ కోసం ప్రస్తుతం హైకోర్టును ఆశ్రయించి వున్నారు. అక్కడ నుంచి ఈ వ్యవహారం మళ్లీ ఎన్ని మలుపులు తిరుగుతుందో అప్పుడే చెప్పలేం!


### వై.బి.రెడ్డిశతజయంతిసభ

వర్తమాన సమాజ యాజమాన్యాన 18తేదీ పి.వి.రమణారెడ్డి అధ్యక్షతన టౌన్‌హాల్‌లో వై.బి.రెడ్డి శతజయంతి సభ జరిగింది. సభలో డాక్టర్ కె.జ్యోతిర్మయి, ఆనం వివేకానందరెడ్డి, జె.కె.రెడ్డి, మద్దాలి మల్లికార్జునరావు, డి.వి.రమణయ్య, డాక్టర్ సుమతి - వై.బి.రెడ్డి బహుముఖ సాహిత్య సేవలను వదాన్యతను తెలియజేశారు. వై.బి.రెడ్డి దౌహిత్రులు హరగోపాల్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ సుమతి కవిపండితులు కె.ఎస్. రామానుజాచార్యులు, గోనుకొండ వెంకట సుబ్బయ్య, పాటూరి శ్రీనివాసులు, దొనివర్తి రమణయ్య, జె.సి.పెంచలయ్య తదితరులను సత్కరించారు. కార్యదర్శి పొన్నాల రామసుబ్బారెడ్డి ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైంది.

## సినిమా

9వ పేజీ కొరవ

మనసుపాటగా ఫ్రాంక్‌గా మాట్లాడుకోవాలంటే నేను ప్రేమించే పనిలో బిజీ అయినా నన్ను ఇంతవరకు ఏ అమ్మాయి బుట్టలోవేసుకోలేదు. చిలిపి ఫోన్ కాల్స్ వస్తుంటాయి. ప్రేమ మనసు లోంచి పుట్టాలమ్మా అని ఫోన్లు పెట్టేస్తుంటానని ఎన్టీఆర్ వివరించారు.

# సానుభూతి

మాకు మంచి మిత్రుడు,
మోడరన్ స్కూల్ విజయకుమార్ రెడ్డి
తండ్రి, కావలి ఎమ్మెల్యే వంటేరు
వేణుగోపాలరెడ్డి, హైయ్యర్ ఎడ్యుకేషన్
సెక్రటరీ శ్రీ వి. జయరామిరెడ్డి గార్ల మామ

## శ్రీ వాకాటి పెంచలరెడ్డి గారు

మరణించారంటే నమ్మలేకున్నాము.
వారి కుటుంబానికి మా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తున్నాము.

యం.వి. సుబ్బారెడ్డి, కరస్పాండెంట్
**శ్రీ నేతాజీ (MSR) పైలట్ హైస్కూల్**
విజయమహల్ ఎదురుగా, నెల్లూరు - 2, ఫోన్ : 329470

కె. రవీంద్ర రెడ్డి, కరస్పాండెంట్
**సంఘమిత్ర విద్యాలయం**
భక్తవత్సల నగర్, నెల్లూరు - 4, ఫోన్ : 324525

ఇ.సి. నారాయణ రెడ్డి, కరస్పాండెంట్
**లిల్లీ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్**
వేదాయపాలెం, నెల్లూరు - 4, ఫోన్ : 328334

పి. కృష్ణమూర్తి, కరస్పాండెంట్
**Dr. S.R.K. ఇంగ్లీషు మీడియం హైస్కూల్**
మాగుంట లే అవుట్స్, నెల్లూరు - 3, ఫోన్ : 325199

రాధాకృష్ణ, కరస్పాండెంట్
**సాయి విద్యానికేతన్ హైస్కూల్**
రామలింగాపురం, నెల్లూరు - 3, ఫోన్ : 320234

కరస్పాండెంట్
**శ్రీ శారదా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్**
స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు - 2, ఫోన్ : 326116

మైథిలి మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్
**మైథిలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్**
చంద్రమౌళి నగర్, నెల్లూరు - 4, ఫోన్ : 328210

కె. దశరథరామయ్య, కరస్పాండెంట్
**రాఘవ E.M. & T.M. హైస్కూల్**
ఉస్మాన్ సాహెబ్ పేట, నెల్లూరు - 2, ఫోన్ : 323001

## పాలిష్

### 5వ పేజీ తరువాయి

వేల నకిలీ వంద రూపాయల నోట్లను కరెంటు బిల్లుల కౌంటర్‌లో మార్చను ప్రయత్నించినప్పుడు సిబ్బంది ఆయనను పోలీసులకు అప్పగించారు. ఈ నోట్లలో మధ్యలో సిల్వర్ లైన్ లేదు. నెంబరుతోపాటు ముద్రణలో లోపాల వల్ల ఈ నోట్లు దొంగనోట్లని తెలుసుకోగలిగారు. ఈ నోట్లను జాగ్రత్తగా పరిశీలిస్తేగాని నకిలీ నోట్లని తెలుసుకోలేక పోతున్నారు. మనుబోలు జాతీయ రహదారిపై ,వుండే బంకులు, బ్రాందీ షాపులు, హోటళ్ల వద్ద రాత్రివేళల్లో ఇటువంటి నోట్లు దర్శనమిస్తున్నాయి. సైదాపురంలో ఇటీవల పెద్ద ఎత్తున బయటపడ్డ ఈ నోట్లను వ్యాపారస్తులు గుట్టుచప్పుడు కాకుండా తగులబెట్టారు. విరివిగా చలామణిలో వున్న ఈ నోట్ల తయారీ స్థలాన్ని పోలీసులు కనిపెట్టాల్సి వుంది.

### క్రమశిక్షణతో కూడిన విద్య రాణిస్తుంది

క్రమశిక్షణతో కూడుకున్న విద్య రాణిస్తుందని పొదలకూరు సిఐ ఎం.వి. సుబ్బారెడ్డి అన్నారు. పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన 23వ వార్షికోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## హార్దిక శుభాకాంక్షలు



శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి గారు



శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

బుచ్చిరెడ్డిపాళెం మండలం అభివృద్ధికి బాటలు వేస్తున్న

మా నిష్కలంక నేత, అభిమానధనులు

**శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి గారు**

అసెంబ్లీ అష్యూరెన్స్ కమిటీ చేర్మన్‌గా
నియమింపబడి, పదవీబాధ్యతలు స్వీకరించిన
శుభవేళ మా అందరికీ ఆనందదాయకం.
వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.



శ్రీ ఇప్పగుంటవిజయభాస్కర్‌రెడ్డిగారు

**ఇప్పగుంట విజయభాస్కర్ రెడ్డి**

మండలాధ్యక్షుడు, బుచ్చిరెడ్డిపాళెం

## హార్దిక శుభాకాంక్షలు



శ్రీ నారా చంద్రబాబునాయుడు
రాష్ట్ర ముఖ్యమంత్రి

స్వర్ణాంధ్ర నిర్మాత, మన ప్రియతమ ముఖ్యమంత్రి

**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి** ఆశీస్సులతో

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అస్యూరెన్స్ కమిటీ చేర్మన్‌గా

అల్లూరు శాసనసభ్యులు, మా నిష్కళంక నేత

**శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి గారు**

పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా

**వారికివే మా హార్దిక శుభాకాంక్షలు ...**



శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి
చేర్మన్
అసెంబ్లీ అస్యూరెన్స్ కమిటీ



ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి
పట్టణ అధ్యక్షులు



వై.వి. రామిరెడ్డి
పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు



పి.టి. రంగరాజన్
పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.